నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కనిగిరి : జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ సంస్థ సహకారంతో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ ముక్కు ఉగ్రనర సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కంటి వైద్య శిబిరం విశేష స్పందన లభించింది. కంటి పరీక్షల కోసం భారీగా తరలివచ్చిన వృద్ధులు వైద్య పరీక్షల కోసం ఉదయం 7 గంటల నుంచే బారులు తీరారు. 904 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 575 మంది కంటి శస్త్ర చికిత్స కోసం ఎంపికయ్యారు. ఉగ్ర వృద్ధులను ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. 30న 180, 1 ఆగస్టు 180, 3 ఆగష్టు 180, 6 ఆగష్టు 35 మందిని విడతల వారీగా ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలివేళ్ళనున్నారు. కార్యక్రమంలో కంటి వైద్యులు హారికారెడ్డి, వెంకటేశ్వర్లు, దీక్ష వైద్య పరీక్షలు నిర్వహించారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని వంగలవీడు పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీప్రసన్న ఆదివారం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులను, తదితర సామాగ్రిని పిల్లలకు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యాబుద్ధులు అలవర్చుకొని తల్లిదండ్రులకు, గ్రామాలకు మంచి పేరు తేవాలని ఆమె చూసించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహేశ్వరి, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మద్దిశెట్టి శ్రీధర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఫేస్ ఇంజనీరింగ్ కాలేజీ అధినేత దర్శి నియోజకవర్గ వైసిపి నాయకులు మద్దిశెట్టి శ్రీధర్ జన్మదిన వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచి ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని మారెళ్ళ గ్రామం నుండి కార్తికేయ కన్స్ట్రక్షన్ అధినేత కుంచాల నాగరాజు ఆధ్వ ర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభి మానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి పూలమాలతో ఘనంగా సత్కరించారు. పుష్ప గుచ్ఛం అందజేసి దుశ్శా లువతో ఘనంగా సన్మానించి అభిమాన నాయకునికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, ఓగులూరీ శ్రీ హర్ష, పోతి రెడ్డి మూర్తి రెడ్డి, తన్నీరు శ్రీరాములు, పేరయ్య, కోటయ్య, పాలపర్తి గురవయ్య, దమ్ము వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు అండగా టీడీపీ

మూడో రోజు 'యువగళం పాదయాత్ర'లో నారా లోకేష్

విశాలాంధ్ర - పొదిలి : పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలని, వారికి టీడీపీ అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు అన్నారు. యువగళం పాద యాత్ర మార్కాపురం నియోజకవర్గంలో మూడవరోజుకు చేరింది. మండలంలోని తలమల్ల గ్రామ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న క్యాంప్ సైట్‌లో నారా లోకేష్ బాబు ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు పొగాకు రైతులతో సమావేశమై రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం "సెల్ఫీ విత్ లోకేష్ "కార్యక్రమంలో ప్రతి ఒక్కరితో ఫోటో సెషన్ కార్యక్రమం ఏర్పాటు చేసి కార్యకర్తలతో సెల్ఫీలను దిగి వారికి ఆనందం వ్యక్తం పరిచారు. తదుపరి సాయంత్రం నాలుగు గంటలకు పాదయాత్ర ప్రారంభమై మొదటిగా తలమల్ల గ్రామం, గోగినేని వారి పాలెం మీదుగా ఉప్పలపాడు, మర్రి చెట్ల పాలెం బ్రిడ్జి వద్ద నియోజకవర్గంలో పాదయాత్ర ముగించడం జరిగింది. లోకేష్ బాబు ఘనమైన వీడ్కోలు మార్కాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తదితర స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున దేశం నాయకులు వీడ్కోలు పలికారు.

పేద కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని ఒక పేద కుటుంబానికి వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి) 25 వేలు ఆర్థిక సాయంను అందించారు.

పట్టణంలోని పాత స్టేట్ బ్యాంక్ రోడ్డులో నివాసముంటున్న షేక్ కాలేషా బేల్దారి వృత్తితో ఆరు మందిని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల అనా రోగ్యానికి గురియై వెన్నుపోసుకు శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ వైసిపి అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి) ఆదివారం కాలేషా ను పరామర్శించి తన వంతు సహాయంగా 25 వేల రూపాయలను ఆర్థిక సాయం అందిం చారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, 15వ వార్డు సభ్యులు ఆదాంషా జిలాని, 16వ వార్డు సభ్యులు షేక్ నాయబ్ రసూల్, కోడిగుంపల నాయబ్, కాలేషా ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పామూరు : మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక స్థానిక అంకాలమ్మ వీధిలోని కార్యాలయంలో ఆదివారం జరిగింది. మండల అధ్యక్షులు గా తండాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా చెలికిచర్ల రమణయ్య, ఉపాధ్యక్షులుగా సోడా బ్రహ్మాచారిలు ఎన్ని కయ్యారు. ఎన్నికైన కమిటీ ప్రమాణ స్వీకారం. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసుల చారి, జిల్లా అధ్యక్ష్యులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నపల్లి బ్రహ్మానందం, జిల్లా కార్యదర్శి వినుకొండ శ్యామల, పణిదపు సుధాకర్, జరుగుమల్లి మండల అధ్యక్షులు నూతలపాటి పోతులూరి ఆచారి, కనిగిరి ప్రధాన కార్యదర్శి నిమ్మకూరు మాల్యాద్రి, పీసీపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమ్మనబ్రోలు శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కుల మత పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం రెండవ రోజు మండలంలోని పెదారికట్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో మరల జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటూ అందరు బాగున్నారా అంటూ ఆప్యాయతగా పలకరించారు. అనంతరం సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటి యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ ఎం మురళీకృష్ణ, జెడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు, మండల కన్వీనర్, ఎం శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సురవరపు పెద్దవెంకటరెడ్డి, నాయకులు కానసాని వెంకటేశ్వర్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం మండల అధ్యక్షుడు బాలచంద్రుడు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలంటూ శాంతి ర్యాలీ

విశాలాంధ్ర - పొదిలి : మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని కోరుతూ పొదిలి సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్లు టీ జాన్ విక్టర్ జి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సిటీ బీసీ అధ్యక్షులు జీ వసంత కుమార్ సెక్రెటరీ రవీంద్ర ట్రెజరర్ శ్యామ్ కిరణ్ ఎగ్జిక్యూటివ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు సంఘ సభ్యులు ఆదివారం ప్లే కార్డ్స్ చేత పట్టుకొని చర్చి నుంచి పోలీస్ స్టేషన్ వరకుశాంతి ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మల్లికార్జునరావు కు వినతి పత్రం అందజేశారు. మణిపూరులో జరుగుతున్న మారణ హోమాన్ని క్రైస్తవులుగా మేము ఖండిస్తున్నామని, దేశమంటే మట్టి కాదోయ్ , దేశమంటే మనుషులని మతం అంటే మంచిని నాగరికతను ప్రేమను అనురాగాన్ని మానవత్వాన్ని పెంచాలని ,ద్వేషాలను పెంచడం కాదని, మరణాన్ని కోరుకోకూడదని భరతమాత అంటున్న భారత దేశంలో స్త్రీని వివస్త్రను చేసి హింసించడం హేయమైన చర్యని క్రైస్తవులను చంపడం చర్చిలను తగలబెట్టడం క్రైస్తవులపై జరుగుతున్న దాడులను సంఘముగా ఖండిస్తున్నా మన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూర్ రాష్ట్రంలో శాంతిని సమాధానాన్ని నెలకొల్పేందుకు చొరవ తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎగ్జిక్యూటివ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీధర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఎం.ఎల్.ఎ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు శ్రీధర్ జన్మదిన వేడుకలును ఘనముగా ఆదివారం నిర్వహించారు. చలివేంద్రం కొండ పైగల వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. కాశీ నాయన వృద్ధ ఆశ్రమంలో, సాయిబాబా వృద్ధ ఆశ్ర మంలో, వెంకట రమణ వృద్ధ ఆశ్రమంలో కేక్ కట్ చేసి దుప్పట్లు, చీరలు పంపిణీ, అన్నదానం నిర్వహించారు.

పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ గ్రామంలో ఆరు లక్షల రూపాయల వ్యయంతో కుంచాల అలివేలమ్మ, పుల్లయ్య సహకారంతో వారి కుమారుడు కార్తికేయ కన్స్ట్రక్షన్ అధినేత కుంచాల నాగ రాజు ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. పోలేరమ్మ ఆలయాన్ని నిర్మాణం పూర్తి చేసి వీలైనంత త్వరగా ప్రారంభోత్సవానికి చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, పోతిరెడ్డి మూర్తి రెడ్డి, ఓగులూరిశ్రీ హర్ష, తన్నీరు శ్రీరాములు పాల్గొన్నారు.

డబ్బులు చెల్లించాల్సి వస్తుందని బావను చంపాడు

నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

విశాలాంధ్ర - శింగరాయకొండ : బావ బతుకు కోరతాడు అంటారు...డబ్బులు చెల్లించాల్సి వస్తుందని బావనే కడతేర్చిన కసాయి వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. మద్యం మత్తులో బావపై కత్తితో దాడి చేసి హతమార్చిన టంగుటూరు మండలం కందులూరుకు చెందిన గొల్లపూడి లాజరును పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి వివరించారు.నిందితుడు గొల్లపూడి లాజరుకు హతుడు పసుమర్తి ఆశీర్వాదం స్వయాన చెల్లినిచ్చిన బావ. ఆబంధుత్వంతో ఆశీర్వాదం లాజరుకు హైదరాబాదులో పని ఇప్పించాడు. అక్కడ మేస్త్రీ వద్ద పనికి కుదిరి అడ్వాన్సు తీసుకున్న లాజరు ఆతరువాత పనికి హాజరు కాక పోగా, డబ్బు చెల్లించలేదు. ఈవ్యవహారంలో బావ బావమరిది మధ్య పలుమార్లు కొట్లాట జరిగింది. ఈనేపథ్యంలో జులై 19వ తేదీన రాత్రి 8గంటల ప్రాంతంలో డబ్బుల విషయంలో జరిగిన గొడవ హత్యకు దారి తీసింది. హతుని భార్య అఖిల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముగించారు. లాజరు ఓ కత్తితో గుండెకు కింద బాగాన గాయం కావడంతో రక్తం కారిపోయి ఆశీర్వాదం మరణించాడు. హత్య జరిగిన వారం లోపే నిందితుడిని అరెస్ట్ చేయడంలో విజయవంతమైన టంగుటూరు ఎస్ఐ ఖాదర్‌భాషా, శింగరాయకొండ సిఐ రంగనాథ్ చొరవను ఎస్పీ మల్లికాగర్గ్, డిఎస్పీ అభినందించారు.

నాడు ప్రజల గోడును విన్నాం, నేడు ప్రతి గడపకు అండగా ఉన్నాం

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి సాహసోపేతముగా నిర్వహించిన పాదయాత్రలో ప్రజల గోడు విన్నారని, నేడు గడపగడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ అండగా ఉన్నారని కనిగిరి శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధముగా గడపగడపకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. నూతనంగా నిర్మించిన సచివాలయంను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్ రెడ్డి, జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

విద్యావ్యతిరేక విధానాలు నిరసిస్తూ 25న విద్యాసంస్థల బంద్

ఏఐఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ నాయకుల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : వైసీపీ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జులై 25న విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్, ఎన్‌శ్రీస్‌యుఐ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో ఆదివారం బంద్ తాలుకు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు టి రవితేజ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల పెంపుదలపై చర్యలు తీసుకోవాలన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థలలో ప్రభు త్వం నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు అర్హులైన వారికి తక్షణమే విడుదల చేయాలన్నారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని పునరుద్ధరించి ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సంక్షేమ హాస్టల్స్ ను ఆధునికరించి మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు.అమ్మ ఒడి పథకం అర్హులైన అందరు విద్యార్థులకు వర్తింపజేయాలన్నారు. హాస్టల్ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కోరారు.డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ , పి హెచ్ డి విద్యార్థుల స్కాలర్ షిప్ మరియు మెస్ ఫీజులను పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77ను రద్దు చేసి చదువుకునే ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.మెగా డీఎస్సీని ప్రకటించాలి. జూనియర్ లెక్చరర్స్ డిగ్రీ లెక్చరర్స్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలను తక్షణమే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గులాం హుస్సేన్, ఎఐఎస్ఎఫ్ నగర నాయకులు విజయ్, చెన్న కేశవరెడ్డి, సన్నీ, రాము తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోలాహలంతో గుంటి గంగ

విశాలాంధ్ర-తాళ్లూరు : శ్రావణ మాసపు ఆదివారం కావడంతో భక్తుల కోలాహలం నడుమ గుంటి గంగ క్షేత్రంలో సందడి నెలకొంది. ఉదయము నుండే ప్రధాన పూజారులు ,దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో గుంటి గంగ మూల విరాట్ ను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో, బంగారు, వెండి ఆభరణాలతో అందంగా అలంకరించి పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో అమ్మవారి మొక్కులు తీర్చుకుంటూ, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో ఏబీ భాస్కర్ రెడ్డి దేవాలయంలో ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించారు .368 దర్శనం టికెట్లు, 18 వాహన పూజలు జరిగాయని, అమ్మవారికి భక్తులు 5 చీరెలు, 4368 రూపాయల విరాళాలు అందించారని, ఆదివారం ఒక్క రోజు 9048 రూపాయల ఆదాయం లభించినట్లు దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కె శ్రీనివాసరావు తెలిపారు.

జాహ్నవి విద్యార్థుల బొటానికల్ టూర్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు లాయర్ పేటలో గల జాహ్నవి నీట్ అకాడమీ ఆధ్వర్యంలో బైపిసి విద్యార్థులకు బొటానికల్ టూర్ నిర్వ హించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తాళ్లూరు మండలం తూర్పు గంగవరం గ్రామం గుంటిగంగ వద్ద గల ప్రాంతంలో వైవిధ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ ఫార్మేషన్ లో మొక్కల గురించి బైపిసి విద్యార్థులకు ఫీల్డ్ సందర్శనలో భాగంగా 60 రకముల మొక్కలు పండ్ల మొక్కలు వాటి లక్షణాలు వివిధ దశల్లో మొక్కల నుంచి కాయ రూపం దాల్చే ప్రక్రియ మరియు వివిధ రకాల మొక్కల ఔషధ లక్షణాలు వాటి శాస్త్రీయ నామాలు విద్యార్థులు ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు విద్యార్థులకు వైవిధ్య ట్రస్ట్ చైర్మన్, పర్యావరణవేత్త బి.అంజిరెడ్డి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రకృతి లోని మొక్కలు గురించి వివరంగా తెలియజేశారు. విద్యార్థులందరూ పుస్తక పఠనంతో పాటు ఫీల్డ్ సందర్శన ఎంతో అవసరమని ఇలాగే నెలకు ఒకసారి విద్యార్థులకు ప్రాథమికంగా ఫీల్డ్‌లో వారి విద్యకు అవసరమైనటువంటి ప్రాజెక్టుల సందర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందని జాహ్నవి నీట్ అకాడమీ డైరెక్టర్ పి.జనార్ధన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చిత్ర మేడం పాల్గొన్నారు.

అంతరాష్ట్ర బైక్ దొంగ అరెస్ట్

విశాలాంధ్ర - శింగరాయకొండ : హ్యాండిల్ లాక్ వేయని మోటారు సైకిళ్ళను చోరీ చేసే అంతరాష్ట్ర దొంగను పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. బైక్ దొంగతనాలకు సంబంధించి శింగరాయకొండలో 2, ఒంగోలు తాలూకా పరిధిలో1, ఒంగోలు ట్రైటౌన్ పరిధిలో 1, నెల్లూరులో 1, తెలంగాణా పరిధిలో 9 మొత్తం 14 కేసులు నమోదయ్యాయి. ఇన్ని కేసులు నమోదు అవుతుండటంతో జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన కేసుల తాలూకా వివరాలను సేకరించి ప్రణాళిక ప్రకారం దర్యాప్తు నిర్వహించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అన్ని కోణాల్లో సమగ్రమైన దర్యాప్తు నిర్వహించారు. అనేక విచారణల తరువాత శానంపూడికి చెందిన దేవరపల్లి నాగ మురళి ఈదొంగతనాలకు పాల్పడు తున్నట్లు గుర్తించారు. అతనికి మాణికల ప్రసాద్, బండ్ల ప్రశాంత్‌రెడ్డి సహకరిస్తు న్నారని నిర్ధారణకు వచ్చారు. అనంతరం లోతైన పరిశోధనలో తేలిన విషయాల ప్రకారం మురళి వద్ద నుండి మొత్తం 22లక్షల రూపాయల విలువైన 17 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసు కున్నట్లు డిఎస్‌పి నారాయణస్వామి శింగరాయకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. నిందితుని వద్ద నుండి 6 రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకులు, పల్సర్ బైకులు 6, యునికార్న్ 2, హీరో డీలక్స్ 1, హోండాషైన్ 2 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అత్యంత ప్రతిభ చూపిన శింగరాయకొండ సిఐ రంగనాద్, ఎస్ఐ శ్రీరామ్ ఇతర సిబ్బంది ని డిఎస్పీ అభినందించారు.

ఏం మొహం పెట్టుకొని 'గడపగడప'కు నిర్వహిస్తారు

- పార్టీ పదవులు ఉద్యోగాలు అమ్ముకున్నందుకా...!
- పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించినందుకా
- ఉప్పుగుండూరులో పార్టీ అభివృద్ధికి చేసిందేమిటి
- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే సుధాకర్ బాబుపై వైసీపీ నాయకులు ఫైర్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జెండాలు మోసి ఎమ్మెల్యేగా గెలిపించిన కార్యకర్తలపైనే అక్రమ కేసులు బనాయించి జగనన్న కాలనీలో కనీసం ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసి పార్టీ పదవులు ఉద్యోగాలు అమ్ముకుంటు పార్టీ అభివృద్ధిని గానీ నాయకులు కార్యకర్తల సంక్షేమ ఏమాత్రం పట్టించుకోకుండా తన స్వార్థం కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఏ మొహం పెట్టుకొని ఉప్పుగుండూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని స్థానిక వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఆదివారం ఉప్పుగుండూరు దిన్న మీద నున్న వైయస్సార్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన నిర్వహించారు అనంతరం విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు మద్ది సాని నాగేశ్వర రావు ఇమ్మిశెట్టి బాలకృష్ణ ఎమ్మెల్యే సుధాకర్ బాబు తీరును ఎండగట్టారు పార్టీ ఆవిర్భావం నుండి జెండాలు మోసి ఎన్నికల సమయంలో పగలు రాత్రి తేడా లేకుండా పనిచేసి వలస నాయకుడు టీజేఆర్ సుధాకర్ బాబును ఎమ్మెల్యేగా గెలిపించు కుందాం అన్నారు. అందలం ఎక్కిన వెంటనే ఎమ్మెల్యే సుధాకర్ బాబు తనలోని వికృత స్వభావంతో ఉప్పుగుండూరు గ్రామంలోని సీనియర్ నాయకులమైన తమను పక్కనపెట్టి ఇతర పార్టీలో పనిచేసిన నాయకులను తెరపైకి తీసుకువచ్చి వారికి పార్టీ పదవులు అమ్ముకొని ఎన్నికల సమయంలో ప్రత్యర్థి పార్టీలో పనిచేసిన సంఘవిద్రోహులను కూటమిగా ఏర్పాటు చేసుకుని ప్రతి దాంట్లో అక్రమ దందాలు చేస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు ఎమ్మెల్యే సుధాకర్ బాబు గెలుపు కోసం ఓట్లు వేయించడానికి పనికొచ్చిన నాయకులు పార్టీ పదవులు పొందడానికి అనర్హులను చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాధినేని నాగేశ్వరరావు పాదర్తి శివ కొలకలూరి సాంసన్ నంబూరి నాగయ్య పాలపర్తి వెంకటేశ్వర్లు తెలగతోటి పృధ్వి కందుల రాజీవ్ కనుమూరి వంశీ కత్తి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 605/22 M.V.O.P 4/17

బి. అంకాళమ్మ వగైరా - పిటిషన్లు

V/S

వి. సత్యనారాయణ వగైరా - రెస్పాండెంట్స్ టు,

ఆర్1 వీరపనేని సత్యనారాయణ తండ్రి గండి వీరయ్య, ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ గిద్దలూరు డిపో, గిద్దలూరు, పోస్టు, మండలం

పైన పేర్కొన్న పిటిషన్లు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టువారు మీకు ఎన్ని పర్యాయము నోటీసులు పంపిన తీసుకోన కుండా కాలయాపన చేయుచున్నారు. పై కేసు వాయిదా ది: 07-08-2023వ తేదీన వున్నది. మీరు 07-08-2023 ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు గారి ద్వారా గానీ హాజరు కావలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది : 07-08-2023

(కోర్టు వారి అనుమతితో)

బి. వేణుగోపాల్, అడ్వకేట్, మార్కాపురం

ప్రైవేటు కార్యక్రమంలో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : టిడిపి ఉత్తరాంధ్ర నియోజకవర్గాల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకటేశ్వరరావు (వెంకన్న) మనవరాలు, బుద్ధసాగర్, కళ్యాణి దంపతుల కుమార్తె తమన్నా ఓణీల కార్యక్రమం విజయవాడలోని అమరావతి ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హాజరై తమన్నను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. విజయవాడ 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), తదితరులు హాజరై తమన్నను ఆశీర్వదించారు.

గ్రంథాలయంలో చదవడం నాకిష్టం

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం నాకిష్టం కార్యక్రమాన్ని గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధన్‌రాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని విద్యార్థులు హాజరై కథలు చదవడం, న్యూస్ పేపర్లు వంటి చదివి విజ్ఞానాన్ని పొందారు. అదే విధంగా గ్రంథాలయంలో సభ్యులుగా చేరడానికి కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ గ్రంథాలయం అభివృద్ధి చెందుటకు గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రంథ పాలకులు తెలిపారు.

సెమిస్టర్ -2 పాఠ్య పుస్తకాల అందజేత

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలంలో ఉన్న దేకనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ సెమిస్టర్ టు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని ఉన్న స్థాయికి ఎదిగి గ్రామానికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మనసారా కోరు కుంటున్నానని అన్నారు. అలాగే మీ తల్లిదండ్రులు మీ భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఉద్దేశంతో రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతూ మిమ్మల్ని చదివిస్తున్నారని అలాంటి తల్లిదండ్రులకు మీరు ఉన్నతంగా చదివి గురువులకు తల్లిదండ్రులకు గ్రామాలకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా అన్నారు. పేరెంట్ కమిటీ చైర్మన్ ఎంపీటీసీ సభ్యులు గ్రామ పెద్దలు తల్లిదండ్రులు హెడ్మాస్టరు శిరీష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి తరలిన కంబాలదిన్నె వాసులు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో జనసీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆదివారం కనిగిరి అమరావతి గ్రౌండ్ లో ఆదివారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరానికి మండలంలోని కంబాలదిన్నె గ్రామ వాసులు మండల తెలుగు యువత కార్యదర్శి కోటపాటి రాయుడు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

టీడీపీ కార్యకర్త మృతికి సంతాపం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇనిమెర్ల గ్రామ టీడీపీ బూత్ ఇంచార్జ్ దుగ్గిరెడ్డి మాల్యాద్రి రెడ్డి (ఎం.ఎస్ రెడ్డి) గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాడి వెంకటేశ్వర్లు పార్తీవ దేహాన్ని సందర్శించి పూల మాలలతో ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి మూరబోయిన గంగరాజు యాదవ్, టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, గుంటుపల్లి శ్రీనివాసులు, గోళ్ళ వీరబాబు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

ఘనంగా అంకాలమ్మ తిరునాళ్లు

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలిసియున్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తిరునాళ్ల మహోత్సవం ఆదివారం ఘనముగా నిర్వహించారు. వేకువజాము నుండి కలశాలతో ఊరేగింపు జరుపుతూ పట్టణంలోని నాలుగు వైపుల ఉన్న బొడ్డు రాళ్లతో పాటు నడిబొడ్డి రాయిని భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. అనంతరం పెద్ద కాపు పేరం బ్రదర్స్ ఇంటి నుండి పాల పొంగళ్ళు నైవేద్యమును ఊరేగింపుగా బయలుదేరి అంకాలమ్మ తల్లికి సమర్పించారు. తదుపరి మందలాదిమంది భక్తులు పాల పొంగలి నైవేద్యమును సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. పట్టణ ఉప సర్పంచ్ యాదల వెంకట సాయి కిరణ్ అంకాలమ్మ దేవతను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయన వెంట పెదకాపు పేరం రఘునాథ రెడ్డి ఓగూరు నరసింహారావు ఉన్నారు.

అంతా నా ఇష్టం..!

- ఉప్పుగుందూరు పంచాయతీ కార్యదర్శిపై సర్వత్ర విమర్శలు
- సిబ్బంది. ప్రజలు ఇద్దరూ బాధితులే

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజా సమస్యలపై ఎవరైన కార్యాలయానికి వెళ్తే ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఇలాంటి చీదరింపులకు ప్రజలతో పాటు తోటి అధికారులకు తప్పడం లేదు. ఇక రోజు వారి కార్యకలాపాలకు హాజరయ్యే సిబ్బంది సైతం ఆయన తీరుతో చిన్నబుచ్చు కుంటున్నారు. ఆయన సీనియారిటీతో మా కంటే ఒక మెట్టు పైన ఉన్నాడు. అంతమాత్రన తోటి అధికారులను చులకనగా మాట్లాడడం ఏమిటని ఓ సచివాలయ ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సామాన్యునికి చుక్కెదురు

ఇటీవల గ్రామంలోని ఓ వ్యక్తికి బెయిల్ కోసం ప్రాపర్టీ సర్టిఫికెట్ అవసరమైంది. దీంతో తమ ఇంటికి పన్ను చెల్లించి రసీదులు తీసుకొన్నారు. తమకు సదరు పంచాయతీలో ఇళ్లు ఉన్నట్లు ధ్రువీకరించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శికి తగు ప్రొఫార్మ అందజేశారు. అయితే దీనిపై సదరు పంచాయతీ కార్యదర్శి ఒకింత భిన్నంగా స్పందించారు. రెండు రోజులు ఆగిరా., తరువాత చూద్దాం అంటూ సదరు వ్యక్తికి చెప్పాడు. అయితే బెయిల్ కోసమని తక్షణమే సదరు వ్యక్తి కోరాడు. దీనిపై పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ, నాకు రూ.లక్ష రూపాయాలు అత్యవసరంగా కావాలి. నువ్వు ఇస్తావా..? అంటూ పరాచకాలాడాడు. దీంతో చిన్నబుచ్చుకున్న ఆయన ఏమి మాట్లాడాలో ఆయన అర్థం కాక వెనుతిరిగి వెళ్ళినట్లు తెలిపింది. నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉండగా, ఇష్టానుసారం వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి...

బ్లీచింగ్ ఖర్చు కాకూడదంతే

మేజర్ పంచాయతీ అయిన ఉప్పుగుండూరులో తాగునీటి సమస్యపై ఏ అధికారైన ప్రత్యేక దృష్టిసారించాల్సి ఉంది. తాగునీరు సరఫరా చేసే సమయంలో అంటువ్యాధులు ప్రజలకు క్లోరినేషన్ చేయడం, నీటిలో బ్లీచింగ్ వేయడం వంటివి చేయాలి. ఇక సైడు కాలువల వెంబడి కూడా బ్లీచింగ్ చల్లాలి. అయితే సిబ్బందికి బ్లీచింగ్ ఖర్చుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఓ ఉద్యోగి బ్లీచింగ్ వినియోగం తగ్గితే నీటి నాణ్యత తగ్గుతుందని చెప్పాడు. దీంతో ఆయనపై సదరు కార్యదర్శి కస్సుబుస్సులాడినట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం గ్రామంలో తాగునీరు పచ్చరంగులో వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సదరు కార్యదర్శితీరుపై విచారించడంతో పాటు గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

వేటపాలెం పంచాయతీలోనూ అదే తీరు

ప్రస్తుతం ఉప్పుగుండూరు పంచాయతీ కార్యదర్శి గా ఉన్న అయినా గతంలో వేటపాలెం పంచాయతీలో పనిచేశారు. అక్కడ కూడా ఇబ్బందితో పాటు ప్రజలతో కూడా అనుచితంగా వ్యవహరించడంతో ఆయనపై అనేక ఫిర్యాదులు విలువతాయి. అదే గ్రామంలో ఓ దళిత మహిళ నానా దుర్భాషలాడడంతో. పోలీసులకి ఫిర్యాదులు వెళ్లాయి అనంతరం తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో కేసు నుండి రాజీమార్గంలో బయటకు వచ్చినట్లు తెలిసింది. దీంతో ఆయన్ను ఆరు నెలలు గడవకముందే ఉన్నతాధికారులు బదిలీ చేశారు ఉప్పుగుండూరు వచ్చినప్పటికీ ఆయన పనితీరులో ఎలాంటి మార్పు రాలేదు దీంతో సిబ్బంది ప్రజల సైతం ఇబ్బంది పడుతున్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి..లోకేష్

ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న తనపైన తమ కుటుంబ సభ్యులపైనా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పొదిలి బహిరంగ సభలో చేసిన విమర్శలను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి త్రిప్పి కొట్టారు. ఆదివారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతికి పాల్పడుతున్నామని భూములు ఆక్రమించు కుంటున్నామని నిరాధారమైన ఆరోపణలను చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. అసత్యప్రచారాలతోటి మా మీద ఆరోపణలు చేయడం మంచిది కాదని, మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే వాటిని తీసుకొని నేరుగా ఒంగోలులోని జిల్లా కలెక్టర్‌కు అందజేస్తే విచారణలో తాము తప్పు చేసినట్లు నిరూపణ అయితే నా సోదరుడిపైనా నేనే కేసు పెట్టిస్తానని అన్నారు. నియోజకవర్గంలో లోకేష్‌చేపట్టిన పాదయాత్ర పూర్తిగా అట్టర్‌ఫ్లాప్ అయిందని, జనస్పందన ఏ మాత్రం లేదని అన్నారు. నాడు జగన్ చేపట్టిన నేడు లోకేష్ చేపట్టిన పాదయాత్రలకు ఏమాత్రం పొంతన లేదని అన్నారు. జగన్ చేపట్టిన పాదయాత్రలకు లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు పలికారని అన్నారు. చంద్రబాబు చేపట్టిన పాదయాత్రలో వాళ్ల సైన్యం తప్ప ప్రజలు లేరని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి రాష్ట్ర సెక్రటరి డాక్టర్ యం. షంషీర్ అలీబేగ్, వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారు శ్రీనివాస రెడ్డి, జెసిఎస్ పట్టణ కన్వనర్ పత్తి రవిచంద్ర వున్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జనసేన నాయకుడు మనోజ్ కుమార్

విశాలాంధ్ర-పొన్నలూరు : జనసేన మండల నాయకులు ఆదివారం పర్యటించి ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా పొన్నలూరు మండలంలో ప్రధాన కూడలి అయిన కచ్చేరి బజార్‌కి సిమెంట్ రోడ్డు మరియు డ్రైనేజీలు లేకపోవడం ప్రజలందరినీ ఆశ్చర్యంకి గురిచేస్తుంది, అధికారంలో ఉన్న మండల ముఖ్య నాయకుల ఇళ్ల పరిధిలో కూడా సిమెంటు రోడ్డు లేకపోవడం వలన, మండలంలో ఉన్నటువంటి పల్లెటూర్లకు సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలు ఎప్పటికీ నిర్మించలేరు, అభివృద్ధి చేయలేరు అని ప్రజలందరూ చెప్పుకుంటున్నారు. మండలాన్ని అభివృద్ధి చేయలేని వాళ్లు మండల పరిధిలో ఉన్న పల్లెటూర్లను ఎలా అభివృద్ధి చేస్తారు...? అని వైసిపి నాయకులను జనసేన నాయకులు ప్రశ్నిస్తున్నారు. అతి తొందరలో కచ్చేరి బజారుకి సిమెంటు రోడ్డు మరియు డ్రైనేజీని నిర్మించాలి అని జనసేన పార్టీ నుండి మేము డిమాండ్ చేస్తూ, అధికారులకు వినతిపత్రం కూడా ఇస్తాము అని పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొరడ్ల సుబ్రహ్మణ్యం నాయుడు, కర్ణ తిరుమలరెడ్డి, ఖాదర్ బాషా, గడిపూడి భార్గవ్, సుంకేశ్వరం శ్రీను, సుంకేశ్వరం సాయి, నూకల లక్ష్మణ్ మొదలైన వాళ్ళ పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్ట్

డీఎస్పీ నారాయణస్వామి

విశాలాంధ్ర - శింగరాయకొండ : ఒంటరి మహిళలను టార్గెట్‌చేసి వారి మెడల్లో బంగారు నగలను బలవంతంగా దోచుకెళ్ళే ఓ చైన్‌స్నాచర్ పోలీసులు ఒంగోలులో అరెస్ట్ చేశారు. కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన దర్శనాల ఏడుకొండలను ఈకేసులో అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 2లక్షల35వేల రూపాయలు రికవరీ చేసినట్లు శింగరాయకొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి వివరించారు. దుర్వ్యసనాలకు అలవాటుపడిన దర్శనాల ఏడుకొండలు హైదరాబాదులో క్రెడిట్‌కార్డు డిపార్ట్‌మెంట్‌లో కొంతకాల ంపనిచేశాడు. నాలుగుసంవత్సరాల క్రితం తిరిగి స్వగ్రామం చేరుకున్న ఏడుకొండలు తన మిత్ర బృందంతో కలిసి దొంగతనాలకు పాల్పడటం ప్రారంభించాడు. ఈక్రమంలో ఇతనిపై చీమకుర్తిపోలీసు స్టేషన్‌లో ఓకేసు కూడా నమోదయింది. ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకుని చైన్‌స్నాచింగ్ పాల్పడటం నేర్చుకున్న ఇతను చీమకుర్తి గ్రామంలోని రెడ్డినగర్ ప్రాంతంలో జులై 15న ఓ వృద్ధురాలి మెడనుండి గొలుసు లాగేశాడు. అనంతరం టంగుటూరు గ్రామంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్ వద్ద మరో మహిళ మెడలోనూ చైన్ లాగాడు. ఇలా మొత్తం 5 సవర్ల బంగారాన్ని పోలీసులు రికవరీ చేయగలిగారు. ఈకేసులో ప్రతిభ చూపిన టంగుటూరు ఎస్ఐని, సిబ్బందిని డిఎస్పీ నారాయణస్వామి అభినందించారు.

దళిత మహిళపై గంగరాజు హత్యాచార ధాష్టికం

విశాలాంధ్ర-ఒంగోలు : ఓ దళిత మహిళను ఆమె పిల్లలను భర్తను చంపుతానని బెదిరించి చాలా కాలంగా అత్యాచారం చేస్తున్న కామాందుడు గంగరాజును వెంటనే అరెస్ట్ చెయ్యాలని జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్‌ను దళిత నేత నీలం నాగేంద్ర కోరారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ జక్కం మరియమ్మ అను దళిత మహిళ కంభం మండలం అక్కపల్లి గ్రామంలో నివసించేది. అదే గ్రామంలోని కోరాకుల గంగరాజు అను లారీ డ్రైవర్ మరియమ్మను బెదిరించి హత్యాచారం చేస్తున్నాడన్నారు. గంగరాజును పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కూడా ఎస్సై మాధవ రావు టువంటి కేసు కట్టలేదన్నారు. పైగా మరియమ్మనే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి రాత్రి 10 గంటల వరకు ఉంచి ఇంటికి పంపేవారు గంగరాజుకు కనీసం మందలించలేదన్నారు. ఆదివారం కంభం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరియమ్మకు జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ఫోన్ చేసి జరిగిన విషయం మొత్తం తెలుసుకొని అధైర్యం పడవద్దని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన బాధితురాలు మరియమ్మను మార్కాపురం దళిత నాయకులు జనమాల నాగయ్య, నూతలపాటి రాజు, మల్లపోలు శాంతకుమార్, ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ముదిరాజులను బీసీఏలో చేర్చాలి

నూతన అధ్యక్షులు పందిళ్లపల్లి బ్రహ్మయ్య ముదిరాజ్

విశాలాంధ్ర-గిద్దలూరు : ముదిరాజులను బీసీ ఏలో చేర్చాలని నూతన అధ్యక్షులు పందిళ్లపల్లి బ్రహ్మయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజ్ మహాసభ జ్యోతిరావు పూలే పార్కు నందు పందిపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముదిరాజుల దిశ దశ గురించి మాట్లాడడం జరిగినది. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఎలోకి మార్చాలని ఎంతో కృషి చేశామన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ముదిరాజులను బిసి డి నుండి బిసి ఎ మార్చడం జరిగింది. కొన్ని సామాజిక వర్గాలు మా మీద విషపూరిత కక్షతో కోర్టుకు వెళ్లడం జరిగింది. తద్వారా బీసీ డీ నుండి బీసీఏకు మార్చబడినటువంటి జీవోను కోర్టులో ఆగిపోవడం జరిగింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత ముదిరాజుల గురించి ఏ ప్రభుత్వం కూడా ముదిరాజులను పట్టించుకోలేదు. గత ప్రభుత్వంలో మేము పోరాటం చేసిందానివల్ల మా ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ చేయడం జరిగింది. కానీ ఈ ప్రభుత్వంలో కార్పొరేషన్ చేశారే కానీ మాకు ఎలాంటి నిధులు కానీ ముదిరాజులకు ప్రాధాన్యత గాని కల్పించడం లేదు. దామాషా ప్రకారంగా మా ముదిరాజులకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. విద్యాపరంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని విధాలుగా మేము వెనకబడి ఉన్నాము. కొండ పలాలతో ఎంతోమంది జీవనం సాగిస్తున్నారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించాలన్నారు.

మణిపూర్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మణిపూర్‌లో మే 4న జరిగిన అత్యాచారానికి గురైన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని బిజెపి కుట్రలో భాగమేనని సిఐటీయు నాయకులు అన్నారు. ఆదివారం వెలిగండ్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సాక్షిగా ఆయన ముందు సిఐటీయు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల వారు నిరసన వ్యక్తం తెలియపరిచారు, అనంతరం ప్రజాసంఘాల కన్వీనర్ రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం గిరిజనుల తెగల మధ్య బిజెపి పెట్టిన చిచ్చుతో మణిపూర్ దాదాపు మూడు నెలలుగా నెత్తురోడుతుందనీ వారన్నారు, మణిపూర్ బాది తులపై జరిగిన అమానత్వానికి సంబంధించిన విజువల్స్ తో కూడిన వీడియో, సోషల్ మీడియాలో వైరల్ అవ్వటం, సుప్రీంకోర్టు గట్టిగా మొట్టి కాయలు వేయటం జరిగిందని ఇప్పటికైనా మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పి అక్కడ ఉన్నటువంటి తెగలకు ఎటువంటి భేదప్రాయాలు రాకుండా, మతోన్మాదని రెచ్చగొట్టకుండా ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు. ప్రతి పార్లమెంటు ఎన్నికల్లో ఏదో ఒక ఎత్తుగడతో బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ కుట్రలుపన్ని అధికారంలోకి వస్తున్నారేకాని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి చేసి అధికారానికి రాలేద ఇలాంటి కుట్రలు చేయటం తగదని వారన్నారు, ఇప్పటికైనా కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి మణిపూర్‌లో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వాలు తెలుసుకొని శాంతియుతంగా ఉంచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘము జియంపియస్, అంగనవాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం, స్కూల్ స్వీపర్స్, వెలుగు యానిమేటర్స పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రతో గుడి తలుపులు మూసివేత?

వైసీపీ నేతల పనేనని విమర్శలు

విశాలాంధ్ర - పొదిలి : పొదిలి మండలంలో కందుల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో యువగళం పేరు తో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్రతో పొదిలి శివాలయం తలుపులు తీయకుండా శనివారం సాయంత్రం వైకాపా నాయకులు మూసివేయించారు. ప్రతి రోజూ ఉదయం వేకువజామననే శ్రీ పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి వార్లకు అభిషేకం ,కుంకుమ అర్చన పూజలను పూజారులు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు పూజలు నిర్వహిస్తారు. భక్తులు వారి నమ్మకమైన విశ్వాసంతో దక్షణకాశీగా పిలువబడే నిర్మమహేశ్వరుడును, భక్తితో వచ్చి దర్శించుకుని సాయంత్రం కొంతసేపు ధ్యానం చేసుకుని, మహిళలు దేవునికి పారాయణం చేసుకుని రాత్రి 8గంటల పైబడిన తరువాత గుడి తలుపులు మూసేంతవరకూ భక్తులు భక్తి శ్రర్దలతో ఉండి వారి గృహాలకు వెళ్తూఉంటారు. అయితే శనివారం పొదిలి మండలంలో మార్కాపురం నియోజకవర్గ మాజీ యంయల్ఏ కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో లోకేష్ యవగళం పాదయాత్రతో దక్షణ కాశీ పేరుతో పిలువబడుచున్న నిర్మమహేశ్వరుడిని ఎక్కడ దర్శించుకుంటారో అని నిత్యం తెరవబడే శివాలయం తలుపులు తీయకుండా ఉంచడంతో, రోజు స్వామి వార్లను దర్శించుకునే భక్తులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం దేవునికి దీపారాధన కూడా చేయకుండా గుడి తలుపులు మూసివేయడం ఏ పురాణాలలో వుందని, ఎందుకు మూసివేశారని విమర్శలకు దారితీశాయి. దేవునికి దర్శించుకునే భాగ్యం భక్తులకు లేదా..... ఇంత నీచమైన రాజకీయాలు ఎందుకు అని, ఆ పాపం ఊరికే పోదని దుమ్మెత్తి పోస్తున్నారు. దేవాలయంలో పనిచేసే ఒక ఉద్యోగి వైకాపా పార్టీకి చెందిన వారని ఏళ్ళతరబడి ఇక్కడ ఉద్యోగం చేస్తున్న.... ఇతను పాడిందే పాట ఆడిందే ఆట అన్నట్లుగా నడుస్తొంది. ఇంత జరుగుతున్నా దేవస్థానం ఇఓకి కళ్ళు కనబడడం లేదా అంటూ ప్రజలు ఛీ కొడుతున్నారు. దేవస్థానం కమిటీ ఎమైనట్టు, వీరు హిందూ సనాతన ధర్మాన్ని తెలిసివారైనా .అంటూ అసహనం వ్యక్తం చేస్తూ.... దేవస్థానంలో పనిచేసేవారు కానీ కమిటీ కానీ ఏ రాజకీయ పార్టీలుతో సంబంధాలు పెట్టుకోకుండా వున్నవారికే భాధ్యతలు ఒప్పగించాలని అన్నారు. అన్నీ తెలిసి కూడా ఇలా చేసే వారైతే మానవ జన్మకు - ఇతర జన్మకు తేడా లేదంటూ ప్రజలు దుమ్మెత్తి దూషిస్తున్నారు. పురోహితులు కూడా రాజకీయానికి లోబడడం ఎంతో తప్పు చేసిన వారవుతారని ఆ తప్ప దేవుడు కూడా క్షమించడని అన్నారు. ఇలా చేసిన ప్రతి వారికి ఖటినంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఏపీటీఎఫ్ కృషి అభినందనీయం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడంలో ఏపీటీఎఫ్ బాగా కృషి చేస్తుందని, ఉపాధ్యాయులకు అన్ని విధాలుగా సహకరిస్తామని సీఎస్‌పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు తెలిపారు. సీయస్‌పురంలోని వడ్డెపాలెం స్కూల్‌లో జరిగిన ఏపీటీఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏపీటీఎఫ్ నాయకులు ఎంపీపీని, దాత మూడి కొండయ్య, ఎంఈఓ కొండారెడ్డిని, వెలిగండ్ల, పొదిలి ఎంఈఓలను ఘనంగా సన్మానించారు. సమావేశంలో 200 పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఏపీటీఎఫ్ నూతన శాఖ ఎన్నికలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నూతన ఏపీటీఎఫ్ మండల శాఖ ఎన్నికలు సీఎస్‌పురంలోని వడ్డెపాలెం స్కూల్‌లో ఆదివారం ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, రాష్ట్ర కౌన్సిలర్ పి రాజ్ కుమార్ తెలియచేశారు. ఏపీటీఎఫ్ ఎన్నికల సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు కృషి చేయాలని, వెంటనే డీఎస్సీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. మండల శాఖ అధ్యక్షుడుగా తోట శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా టీ లక్ష్మీ నారాయణ, శ్రీహరి, ఏ సంజీవరాణి, ప్రధాన కార్యదర్శిగా జెయస్ ఆనంద్‌బాబు, కార్యదర్శులుగా బి శ్రీనివాసులు, బత్తుల రవీంద్ర, సీహెచ్ చంద్రశేఖర్, షేక్ రెహానా, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్ వహీద్, సభ్యులుగా మధుబాబు, వెంకట రామకృష్ణ, జె సుబ్బారావు, రవీంద్ర, జిల్లా కౌన్సిలర్‌లుగా డి సుబ్బరాయుడు, సునీతాదేవి, కె చెన్నయ్య, జీ పుల్లయ్య, బి చిన్ననారాయణ, రామ కృష్ణ, ఇండ్ల ప్రసాద్ ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, నాయకులు కమ్మనేతి వెంకటేశ్వర్లు, జీ వెంకటేశ్వర్లు, హమద్, ఎలికా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

విశాలాంధ్ర-కొమరోలు : వర్షాకాలంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఏ సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రస్తుతం వర్షాకాలం సందర్భంగా పలు సూచనలు సలహాలు తెలిపారు. ప్రయాణ సమయంలో రోడ్డు తడిసి ఉండుట వలన ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయ్యే సందర్భాలు ఎదురవుతాయని, అధికవేగాన్ని తగ్గించి పరిస్థితులను బట్టి వేగాన్ని అదుపు చేసుకోవాలని తెలిపారు. వర్షాలకు కంటిలో నీరు పడుట వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కనుక హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. నిబంధనలను ఉల్లఘించక వాటిని పాటిస్తూ ప్రయాణాలు చేయటం సురక్షితం అని తెలిపారు. అలానే స్థానిక పట్టణ ప్రజలకు వర్షాకాలంలో ప్రయాణాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు తెలిపారు.

26న జిల్లాస్థాయి కుస్తీ గ్రాఫిలింగు క్రీడాకారుల ఎంపిక



విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో 26వ తేది మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాస్థాయి కుస్తీ గ్రాఫిలింగు క్రీడాకారుల ఎంపిక ప్రకాశం జిల్లా గ్రాఫింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని జిల్లా కార్యదర్శి పి సురేష్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఎంపిక పోటీలలో పాల్గొనే బాల బాలికలు 2007 నుంచి 2013-14సంవత్సరంలోపు జన్మించిన వారే ఉండాలని, వారి ఒరిజినల్ ఆధార్ కార్డు నాలుగు పాస్ ఫోటోలు గతంలో అసోసియేషన్ వారు నిర్వహించిన గ్రాఫింగ్ తేదా క్యాంపులో పాల్గొన్న వారై ఉండాలన్నారు. ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 29,30 తేదీల్లో ఏపీ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ గ్రాప్లింగ్ పోటీలు అనకాపల్లి రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ప్రకాశం జిల్లా నుంచి అండర్ 11.13.15 క్యాటగిరిలో జరిగే పోటీల్లో ప్రకాశం జిల్లా తరుపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. కావున ప్రకాశం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ కుస్తీ గ్రాఫింగ్ స్టైల్ క్రీడాకారులను ప్రోత్సహించి చక్కటి ప్రతిభ జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలు తలపడే విధంగా తయారు చేయాలని కార్యదర్శి కోరారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ముందుగా పాఠశాల పిడి అశోక్ బాబు ఫోన్ నెంబర్ 8919591417సంప్రదించాలని తెలిపారు. ఈ పోటీలు అనంతరం జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం జరుగుతుంద ఒక ప్రకటనలో తెలిపారు.